## కల్హేర్‌లో ప్రాణాలు కాపాడిన పోలీసులకు ఎస్పీ ప్రశంసలు




**కల్హేర్:11.జూలై. ప్రజా జ్యోతి.** డయల్-100కు వచ్చిన అత్యవసర కాల్‌కు వెంటనే స్పందించి, సమయస్ఫూర్తితో వ్యవహరించి ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడిన కల్హేర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుల్ తుకారాంలను జిల్లా ఎస్పీ పంకజ్ పరితోష్ అభినందించారు. విధి నిర్వహణలో అప్రమత్తత, సేవాభావం ప్రదర్శించినందుకు గానూ వారిద్దరికీ ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేసి సత్కరించారు. ఇలాంటి సేవా దృక్పథంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి, కల్హేర్ ఎస్సై రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






# సంపూర్ణ ఆరోగ్యంతోనే నిజమైన అభివృద్ధి



- ఎల్వీ ప్రసాద్ దవాఖాన సేవలు వినియోగించుకోవాలి
- డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకోవాలి
- ఉచితంగా కంటి పరీక్షలు, అద్దాలు ఇప్పించే బాధ్యత నాది
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

# ఎస్ఐఆర్ ఓటర్ వెరిఫికేషన్‌కు ప్రజలు సహకరించాలి

### - మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 11:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమానికి పట్టణ ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి కోరారు. శనివారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొంటూ.. ఈ నెల 12 అనగా ఆదివారం నాడు కూడా (ఎస్ఐఆర్) ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం కొనసాగనున్న నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులందరూ విధులకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే బూత్ లెవల్ - మిగతా3లో



### విద్యుత్ స్తంభాలపై పెరిగిన తీగలు..

# తరచూ పవర్‌కట్‌లకు కారణమా?

**జంగిల్ కటింగ్ లేక విద్యుత్ సరఫరాకు అంతరాయం..**

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**






**అందోల్, (ప్రజాజ్యోతి):** వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ విద్యుత్ శాఖ నిర్వహణ పనుల్లో నిర్లక్ష్యం కొనసాగుతుండటంతో చౌటకూర్ మండలంలోని సుల్తాన్‌పూర్, సరఫ్‌పల్లి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తరచూ అంతరాయం కలుగుతోంది. జాతీయ రహదారి-161కు సమాంతరంగా వెళ్లే 11 కేవీ విద్యుత్ లైన్ వెంట ఉన్న స్తంభాలకు అడవి తీగలు, పొదలు పూర్తిగా అల్లుకుపోయినా వాటిని తొలగించడంలో విద్యుత్ శాఖ విఫలమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ స్తంభాలపై తీగలు, చుట్టుపక్కల ఏపుగా పెరిగిన ముళ్లపొదలు నేరుగా విద్యుత్ లైన్లను తాకుతుండటంతో స్వల్ప గాలి, వర్షానికే ఫీడర్లు ట్రిప్ అవుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో రోజూ పలుమార్లు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో తాగునీటి - మిగతా3లో

# స్టీల్ పరిశ్రమ ఎత్తివేయకపోతే దీక్షకు సిద్ధం







**రంగయ్య పల్లి గ్రామ ప్రజల కోసం టిఆర్ఎస్ ముందు ఉంటది**

**స్టీల్ పరిశ్రమ ఎత్తేయకపోతే దీక్షకు సిద్ధం**

**మాజీ ఎఫ్ టి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి**

**మనోహరాబాద్, జూలై 11( ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో 2006 లో ప్రారంభమైన ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమ 2005లో మరో ప్లాంటేషన్ విస్తరణ కోసం అప్పటి కలెక్టర్ తో ప్రజాభిప్రాయాన సేకరణ చేస్తే ఈ స్టీల్ పరిశ్రమ గ్రామానికి ముప్పు ఉందని చెట్ల గౌరారం రంగయ్య పల్లి గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ ముందు మొరపెట్టుకున్న పట్టించుకోకుండా అనుమతులు ఇచ్చారు. 2026 లో మరో ప్లాంటేషన్ విస్తీర్ణం కోసం పోయిన ఆదివారం పోలీస్ ప బందోబస్తు మధ్య ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడంతో ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామస్తులు పోలీసుల భయభ్రాంతులకు గురై రాలేకపోయారని మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఇది తెలుసుకొని ప్రజా సమస్యలు స్టీల్ పరిశ్రమ పరిస్థితి స్థితిగతులు చెప్పాలని ప్రజాభిప్రాయ సేకరణకు వస్తుంటే స్థానిక పోలీసులతో పాటు పోలీసుల కింద పడేసి అరెస్టు చేశారని దీంతో శివంపేట్ పోలీస్ స్టేషన్ తరలించి అక్కడి నుంచి శంకరంపేట పోలీస్ స్టేషన్ తరలించారని వంటేరు ప్రతాపరెడ్డి మీడియాతో తన గోడు తెలుపుకున్నారు. ఇదంతా చూస్తుంటే స్టీల్ పరిశ్రమ వైపు గ్రామస్తులు ఎవరు చూసినా కేసులు పెడతారేమన్న భయంతో రంగయ్యపల్లి చెట్ల గౌరవరం గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. దండుపల్లె నుంచి మొదలుకుంటే ప్రజాభిప్రాయ సేకరణకు పోలీసులదే హవాక్ కనిపించిందని గ్రామాలకి రావాలంటే ఆధార్ కార్డు లేదా ఇతర ఏ కార్డు అయినా చూపిస్తానే తన సొంత గ్రామాలకు పోలీసులు పంపియాల్సిన బాధ్యత ఎందుకు వచ్చిందని వంటేరు ప్రతాపరెడ్డి ప్రశ్నించారు. ఇదంతా చూస్తుంటే స్టీల్ పరిశ్రమ యజమానియానికి పోలీసులు తల్లంగి పనిచేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. తదుపరి రోజు జిల్లా కలెక్టర్కు బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి తో పాటు వంటేరు ప్రతాప్ రెడ్డి వినతి పత్రం ఇవ్వగా సానుకూలంగా స్పందిస్తూ మరొక్కసారి ప్రజాభిప్రాయ సేకరణ చేయిస్తామని తెలిపినట్లు వంటేరు ప్రతాప్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెస్ స్టీల్ ఫౌండేషన్ పరిశ్రమ మూసివేత జరిగే వరకు పోరాటం ఆగదని ఆయన హెచ్చరించారు.

# పేదల సొంతింటి కలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత

## కన్సాన్‌పల్లిలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం -- సంక్షేమ పాలనకు నిదర్శనమన్న నాయకులు



**అందోల్, (ప్రజాజ్యోతి):** పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కన్సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ సునీత మైపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి అన్నారు. అందోల్ మండలం కన్సాన్‌పల్లి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ మహోత్సవంలో వారు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాలు గ్రామాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం గృహ నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తోందని, పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. నివాసం లేని కుటుంబాలకు సొంతింటిని అందించడంలో ఇందిరమ్మ గృహాల పథకం కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చిన నాయకులు, గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొని నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

### సి సి టి ఎన్ ఎస్ లో ప్రతిభ చూపిన శివ్వంపేట పోలీస్

డి.ఎస్.పి చేతుల మీదుగా రివార్డు అందుకున్న ఉష,,



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 11:** నేరాలు మరియు నేరస్థుల ట్రాకింగ్ నెట్‌వర్క్ ఒ వ్యవస్థ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శివ్వంపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన ఉషను తూప్రాన్ డిఎస్పీ నరేందర్ గౌడ్ సన్మానించి రివార్డు ప్రదానం చేశారు.గురువారం తూప్రాన్ డిఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డిఎస్పీ నరేందర్ గౌడ్ ఉషను అభినందించి ప్రశంసా పత్రం,రివార్డు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, సి సి టి ఎన్ ఎస్ అంటే నేరాలు మరియు నేరస్థుల ట్రాకింగ్ నెట్‌వర్క్ ఒ వ్యవస్థ.దీని ద్వారా ఎఫ్ఐఆర్ ల నమోదు,కేసుల పురోగతి,నేరస్థుల వివరాలు,పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్లు తదితర అన్ని రికార్డులను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు.ఈ విభాగంలో ఉష తన విధులను సకాలంలో,నిబద్ధతతో నిర్వహించి మంచి ఫలితాలు సాధించినట్లు డిఎస్పీ కొనియాడారు.ఈ సందర్భంగా శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి ఉషను ప్రత్యేకంగా అభినందించారు.ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిఐ రంగాకృష్ణ గౌడ్ తో పాటు ఉన్నత అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### గోమారం పి ఎం శ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హెడ్ బాయ్,హెడ్ గర్ల్ ఎన్నికలు





**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 11:** శివ్వంపేట మండలం గోమారం పిఎం శ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హెడ్ మాస్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం హెడ్ బాయ్,హెడ్ గర్ల్ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 7 మంది విద్యార్థులు,విద్యార్థినులు పోటీ చేశారు. హెడ్ బాయ్ గా కాముని రిషికేష్ 112 ఓట్లతో విజయం సాధించాడు.తన సమీప ప్రత్యర్థి గోవర్ధన్ రెడ్డిపై 38 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు,హెడ్ గర్ల్ గా కమిలి జోష్నా160 ఓట్లతో విజయం సాధించింది.తన సమీప ప్రత్యర్థి ఈసారపు అక్షయపై 93 ఓట్ల మెజారిటీతో గెలుపొంది.పారదర్శకంగా జరిగిన ఈ ఎన్నికల కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఎన్నికైన విద్యార్థి,విద్యార్థినులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# హుగ్గెల్లి గ్రామంలో ఎస్ఐఆర్‌పై అవగాహన, హెల్ప్ డెస్క్ ఏర్పాటు



పాల్గొన్న జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళ.నర్సింహారెడ్డి హుగ్గెల్లి గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి



జహీరాబాద్, జూలై 11( ప్రజా జ్యోతి న్యూస్ ) జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలో గ్రామ సర్పంచి పట్లోళ్ళ విమల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ఫారాలను పూరించే విధానంపై శనివారం ప్రజలకు ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంబంధిత దరఖాస్తులను ఎటువంటి తప్పులు లేకుండా ఎలా పూర్తి చేయాలనే దానిపై ఈ సందర్భంగా గ్రామస్థులకు స్పష్టమైన సూచనలు మరియు సలహాలు అందించారు. ?ప్రజల సౌకర్యార్థం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. ఈ డెస్క్ ద్వారా గ్రామస్థులు తమ ఫారాలను సులభంగా పూర్తి చేయడానికి అవసరమైన సహాయాన్ని నేరుగా పొందే వీలు కల్పించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళ నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫారాల పూరింపులో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త లను సవివరంగా వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా, దరఖాస్తులను సరైన పద్ధతిలో నింపాలని వారు సూచించారు. గ్రామస్థులు సందేహాలను నివృత్తి చేసి, ఫారాలు పూర్తి చేయడంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ?సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యం.పి.పి రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహులు, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కుమ్మరి రాజు, ఇమామ్ పటేల్,స్థానిక నాయకులు మునిందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బాల్ రాజు, నరేష్, రాజశేఖర్, సిద్దారెడ్డి, మాణయ్య, పాండు,ముస్తఫా, ఇంద్రా రెడ్డి, అశోక్, రాజు మరియు పంచాయతీ కార్యదర్శి, ఆర్ఐ, బిఎల్వోల, బిఎల్ఏలు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బీఎల్‌వోలు నిరక్షరాస్యులకు,వృద్ధులకు అండగా నిలవాలి,,

--ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 11:** శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శనివారం పరిశీలించారు.వారి ఇంటికి వచ్చిన బీఎల్‌వో కి ఓటర్ లిస్ట్ సంబంధించిన వివరాలు తెలిపారు,అలాగే ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే,బీఎల్‌వోలు ప్రజలకు అందుబాటులో ఉండి పూర్తి సహకారం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నిరక్షరాస్యులు,వృద్ధులు,దివ్యాంగులు వంటి వారు ఓటరు నమోదు,సవరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా బీఎల్‌వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు,బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,స్థానిక ప్రజాప్రతినిధులు,పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఫార్మ్స్ నింపి వెంటనే బిఎల్ఓ లకు అందజేయాలి

## జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్



**జహీరాబాద్, జులై 11(ప్రజా జ్యోతి న్యూస్ )** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(రా×=) ప్రక్రియను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ పిలుపునిచ్చారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ఫార్మ్స్ అందుకున్న ప్రతి ఓటరు ఎలాంటి ఆలస్యం చేయకుండా వాటిని పూర్తిగా, సరైన వివరాలతో నింపి తమ పరిధిలోని బూత్ లెవెల్ అధికారి ( బిఎల్ఓ)కి అందజేయాలని కోరారు. ఇప్పటివరకు ఎస్ఐఆర్ ఫార్మ్స్ అందని వారు కూడా వెంటనే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి ఫార్మ్స్ తీసుకొని, అవసరమైన పత్రాలను జతచేసి నిర్ణీత గడువులోపు సమర్పించాలని సూచించారు. ప్రజలు చివరి తేదీ వరకు వేచి చూడకుండా వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేస్తే ఇబ్బందులు తలెత్త కుండా ఉంటాయని అన్నారు. ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్న యూనుస్, అది ప్రజల భవిష్యత్తును నిర్ణయించే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. ఓటు హక్కును కోల్పోకుండా ఉండాలంటే ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా ఎస్ఐఆర్, ప్రక్రియలో పాల్గొని ఫార్మ్స్ నింపి బిఎల్ఓ లకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు మరియు ఇతర వివరాలు సక్రమంగా నమోదు కావడానికి ప్రతి ఒక్కరూ బిఎల్ఓ అధికారులకు సహకరించాలని, ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రజాప్రతి నిధులు, అధికారులు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు కలసి పనిచేయాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరి భాగస్వామ్యం అత్యంత ముఖ్య మని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు కండం నర్సింలు, మున్సిపల్ కౌన్సిలర్లు జహంగీర్, మహేష్, వకీల్ చౌహాన్, నిజాముద్దీన్, అక్రమ్, ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ గౌస్ కాంగ్రెస్ యూత్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి ఉన్నారు.

## విద్యుత్ స్తంభాలపై పెరిగిన తీగలు.. తరచూ పవర్‌కట్‌లకు కారణమా?

-మొదటిపేజీ తరువాయి

మోటార్లు పనిచేయడం లేదు. రైతులు బోర్‌వెల్ మోటార్ల ద్వారా సాగునీరు అందించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల చదువులు, చిన్న వ్యాపారాలు, గృహ అవసరాలు కూడా తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. స్థానికులు పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ జంగిల్ కటింగ్, స్తంభాల నిర్వహణ పనులు చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రమాదకరంగా మారిన విద్యుత్ లైన్లను వెంటనే పరిశీలించి చెట్లు, అడవి తీగలు తొలగించి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి నిర్వహణ పనులు చేపట్టకపోతే వర్షాకాలంలో పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్ఐఆర్ ఓటర్ వెరిఫికేషన్‌కు ప్రజలు సహకరించాలి

-మొదటిపేజీ తరువాయి

అధికారులు లేదా మున్సిపాలిటీ సిబ్బంది ద్వారా పంపిణీ చేసిన వెరిఫికేషన్ ఫారాలను పూర్తిగా నింపి, అవసరమైన ధ్రువపత్రాలతో సంబంధిత బిఎల్‌ఓలకు తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. ఇప్పటివరకు ఫారాలు సమర్పించని ఓటర్లు వెంటనే వాటిని పూర్తి చేసి అందజేయాలని కోరారు. ఇంకా వెరిఫికేషన్ పూర్తి చేయని వారు నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన పత్రాలతో ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఓటరు జాబితాలో పేరు తొలగించబడే అవకాశం ఉన్నందున ప్రతి ఓటరు తమ ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ఎస్ఐఆర్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూహెచ్‌కు ప్రభుత్వ పెద్దపీట





మౌలిక వసతుల విస్తరణతో రాష్ట్రంలో ప్రముఖ సాంకేతిక విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు

**అందోల్, (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలను బలోపేతం చేసే దిశగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఒకవైపు అత్యాధునిక ప్రయోగశాలలు, విద్యార్థుల కోసం కొత్త బస్సులు, మరోవైపు క్లాక్ టవర్ నిర్మాణం, అందోల్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలకు రూ.57 కోట్ల నిధులు మంజూరు చేయడం ద్వారా జేఎన్‌టీయూహెచ్ సుల్తాన్‌పూర్--అందోల్ క్యాంపస్‌ల అభివృద్ధికి వేగం పెరిగింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం సుల్తాన్‌పూర్ క్యాంపస్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం ద్వారా ప్రభుత్వ విద్యా రంగానికి ఇస్తున్న ప్రాధాన్యత మరోసారి స్పష్టమైంది. విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించాలంటే ప్రపంచ స్థాయి మౌలిక వసతులు అవసరమని మంత్రి పేర్కొన్నారు. క్యాంపస్‌లో ప్రారంభించిన వీఎల్ఎస్ఐ సిస్టమ్ డిజైన్ అండ్ సిమ్యులేషన్, స్మార్ట్ కంప్యూటింగ్, కంప్యూటర్ అప్లికేషన్స్ ఇన్ ఫార్మసీ ప్రయోగశాలలు విద్యార్థుల పరిశోధన, ప్రాక్టికల్ నైపుణ్యాలను పెంపొందించనున్నాయి. భవిష్యత్ ఉద్యోగ విపణిలో కీలకంగా మారిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్ వంటి రంగాల్లో శిక్షణ పొందే అవకాశాన్ని ఈ ల్యాబ్‌లు కల్పించనున్నాయి. విద్యార్థుల రవాణా సమస్యను దృష్టిలో ఉంచుకుని తోషిబా సంస్థ సీఎస్ఆర్ నిధులతో అందించిన రెండు






బస్సులను ప్రారంభించడం విశేషం. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారనుంది. అయితే ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఆకర్షించిన అంశం క్యాంపస్ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళిక. ప్రతిపాదిత క్లాక్ టవర్ నిర్మాణాన్ని మంత్రి స్వయంగా పరిశీలించి, వెంటనే రూపకల్పన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అందోల్‌లోని జేఎన్‌టీయూహెచ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల శాశ్వత భవనాల నిర్మాణానికి రూ.57 కోట్ల నిధులు మంజూరైనట్లు ప్రకటించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. విద్యా రంగ నిపుణుల అభిప్రాయం ప్రకారం, సుల్తాన్‌పూర్ క్యాంపస్‌లో వరుసగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు జేఎన్‌టీయూహెచ్‌ను రాష్ట్రంలోని ప్రముఖ ప్రభుత్వ సాంకేతిక విద్యా కేంద్రాల్లో ఒకటిగా నిలబెట్టే అవకాశముంది. ఆధునిక మౌలిక వసతులు, పరిశ్రమలకు అనుగుణమైన శిక్షణ, ప్రభుత్వ పెట్టుబడులు కలిసి విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు ఉపాధి అవకాశాలను కూడా విస్తరించనున్నాయి.

# మేమెంతో.... మా వాటా అంతా...

# మిస్డ్ కాల్ కార్యక్రమం




**జహీరాబాద్, జూలై 11( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలో మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో పట్టణ అధ్యక్షురాలు వహీదా బేగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కారిక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురా లు  అస్మా మాట్లాడుతూ.. ప్రధాని ఇక ఎంత మాత్రం ఆలస్యం చేయకుండ వెంటనే మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయండి. జనభా పెరుగుదలలో మహిళలు అనేక శాతం ఎక్కువ ఉన్నప్పటికి రాజ్యంగా పరశీగా రావలసిన వాట మాకు రాకపోవటం మమ్మల్ని నిర్లక్ష్యం చేయడమే. తక్షణమే నారి శక్తి వందన్ అధినియం అమలు చేయండి అన్నారు. జూలై 20 నుంచి ప్రారంభం కాబోతున్న పార్లమెంట్ సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో ఏర్పాటు చేయబడ్డ మిస్డ్ కాల్ కార్యక్రమం ద్వారా బిల్లు ఆమోదం కై తమ మద్దతు తెలుపుతూ మహిళలందరూ పాల్గోనడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వరూప రాణి, గంగామణి,అఫ్రోజ్ బేగం, సలేహా బేగం, మైమూనా, అంజలి, మేఘ మాల, అలియా బేగం, సురేఖా, అనిత, స్వప్న, శివమ్మ, వివిధ వార్డులకు సంబందించిన మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**జిన్నారం(ప్రజాజ్యోతి) జూలై 11:** జిన్నారం మున్సిపల్ పరిధిలోని ఇమామ్‌నగర్ లో శనివారం వైభవంగా నిర్వహించిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ దేవతల ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు కేంద్రబిందువులని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 13న నారాయణఖేడ్‌కు హరీష్ రావు రాక

-ఎస్ఐఆర్ ప్రక్రియపై సమావేశంలో పాల్గొననున్న మాజీ మంత్రి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 11:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై నిర్వహించనున్న సమావేశానికి మాజీ మంత్రి హరీష్ రావు ఈ నెల 13న నారాయణఖేడ్‌కు రానున్నట్లు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి తెలిపారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఈ నెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు పట్టణంలోని కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరై ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అంశాలపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారని చెప్పారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి ఇన్‌చార్జీలు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ నజీబ్, మాజీ ఎంపీటీసీ ముజమ్మిల్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బి. నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట వరంగా సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసాతో కొత్త జీవనానికి చేయూత





మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాఏ.చంద్రశేఖర్ ఆదేశాలతో

**25 మంది లబ్దిదారులకు ? 11,27,500/- సిఎంఆర్ ఎఫ్ చెక్కులు అందజేత**

**జహీరాబాద్, జూలై 11( ప్రజా జ్యోతి న్యూస్ )** నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిది అని, నిరుపేదలు అనారోగ్యానికి గురై తన సొంత ఖర్చులతో ఆసుపత్రి లో చికిత్స చేసుకున్న అనంతరం ఖర్చు అయిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి అందజేస్తుందని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ డా:చంద్రశేఖర్ తెలిపారు. నియోజకవర్గంలోని జహీరాబాద్, న్యాలకల్, కోహిర్, ఝరసంఘం, మండలాల లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇంచార్జ్ డా॥చంద్రశేఖర్ సూచన మేరకు సిఎంఆర్ ఎఫ్ చెక్కులను కోహిర్ మునిసిపల్ ఛైర్మెన్ అశోక్ కుమార్, మండల అద్యక్షులు హుగ్గేల్లి రాములు, సువర్ణ మల్లన్న పాటిల్, పవన్ రాథోడ్, పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్, ముజాఫ్ఫార్, మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, మాజీ పట్టణ అధ్యక్షులు కండేం. నర్సింలు, ఏ.యం.సి.వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, కౌన్సిలర్లు మహేష్, శిరీష రాణి, శ్రీకాంత్, సర్పంచ్ రాజ్ కుమార్, చిన్నా హైదరాబాద్ ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు అందజేశారు.

సిఎంఆర్ ఎఫ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు మాజీ మంత్రి డా:చంద్రశేఖర్ కి కృతజ్ఞతలు తెలిపారు.లబ్ధిదారుల షైక్.మునీరుద్దీన్-19,000/-
అల్లిపూర్, సయ్యద్. కయ్యుమ్-19,000/-నాగులకట్ట, మానిక్ ప్రభు, ఎక్కెల్లి. కమలమ్మ- 35,000/- చిన్నా హైదరబాద్, నాగ్ శెట్టి- 60,000/- రాయల్ కాలినీ, జహీరాబాద్అ జామ్- 36,000/- అల్లిపూర్, పోతాల.శేఖర్- 60,000/- హోతి (కె), పూజారి. చంద్రకాంత్- 60,000/- గాంధీ నగర్-జహీరాబాద్, గొల్ల శేఖర్- 60,000/- బుచినెల్లి, పట్టి.శకుంతల- 35,000/- హుగ్గెల్లి, జి.కిష్టయ్య- 30,000/- హుగ్గేల్లి, సయ్యద్. ఆమెర్- 50,000/- రాంజోల్ మోహ. అమీరుద్దీన్ -19,000/- మద్రి, మ్యాతరి. సంగీత-60,000/-.మనియార్పల్లి, ఎండి. మున్నవార్- 37,500/- బడంపేట్, మ్యాతరి. సంగీత-26,000/- మనియార్పల్లి, తహరి. విమలమ్మ-60,000/- దిగ్వల్, కొత్తూర్. పద్మమ్మ- 60,000/-బిలాల్ పూర్, పోతురాజ్. నవీన్ కుమార్- 60,000/- పిచారగడి ముక్కన్న మానమ్మా - 27,500/- బిడకన్న, హసీనా - 37,500/- మెదపల్లి, గొల్ల.పెంటమ్మా -20,000/- బిడకన్న, ఎండి.గౌస్- 60,000/- ఝరసంగ్యశీ, సుల్తాన్. సుమిత్రమ్మ- 60,000/ - మెటల్ కుంటా, బండమిది.కనకరాజు- 60,000/- సంగారెడ్డి, ఎస్పీ.సంతోష్- 35,000/- సంగారెడ్డి అందుకున్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు**




**జహీరాబాద్, జూలై 11(ప్రజా జ్యోతి న్యూస్)** ఎన్యుమరేషన్ ఫారం భర్తీ చేసి స్థానిక 174 బి ఎల్ ఓ (బూత్ లెవెల్ అధికారికి ) అందజేసిన జహీరాబాద్ పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ అల్లాడి నర్సింలు. ప్రతి ఒక్క ఓటరు తప్పని సరిగా వారి వివరాలను నమోదు చేసుకో వాలని ప్రభుత్వ సూచనలను సంబంధిత దరఖాస్తులను ఎటువంటి తప్పులు లేకుండా ఎలా పూర్తి చేయాలనే దానిపై ఈ సందర్భంగా గ ప్రజలకు స్పష్టమైన సూచనలు మరియు సలహాలు తీసుకొని నింపాలన్నారు.. ?ప్రజల సౌకర్యార్థం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌ను సంప్రదించి అడిగి తెలుసుకో వాలన్నారు. ఈ డెస్క్ ద్వారా ప్రజలు తమ ఫారాలను సులభంగా పూర్తి చేయడానికి అవసరమైన సహాయాన్ని నేరుగా పొందే వీలుగా చూసుకోవాలన్నారు. సమగ్ర సర్వే పాటిస్తూ ఎస్ ఐ ఆర్ పక్రియకు పూర్తి సహకారం అందించాలని వారు ప్రజలకు కోరడం జరిగింది.

## రక్తదానం చేసి ఔదర్యాన్ని చాటుకున్న శ్రీకాంత్ సాగర్



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 11:** హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నెం. 2లో ఉన్న రెయిన్బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పీ. హరినాథ్ (12)కు అత్యవసరంగా రక్తం అవసరమవడంతో బీజేపీ యువ నాయకుడు అడ్వకేట్ శ్రీకాంత్ సాగర్ స్పందించి రక్తదానం చేశారు. సమాచారం అందుకున్న వెంటనే ఆసుపత్రికి చేరుకున్న శ్రీకాంత్ సాగర్ తన రక్తాన్ని దానం చేసి బాలుడి చికిత్సకు సహకరించారు. ఆయన ఇప్పటివరకు ఆరవసారి రక్తదానం చేయడం విశేషమని సామాజిక సేవకర్త, రక్తదాత డాక్టర్ ఓంప్రకాష్ అన్నారు. సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండే ఆయన సేవాభావాన్ని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ సాగర్ మాట్లాడుతూ..రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం లభిస్తుంది. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి అని పిలుపునిచ్చారు.

## వీడియో కాన్ఫరెన్స్‌కు గైర్హాజరు.. కల్హేర్ ఎంపీఓ కృష్ణకుమార్ సస్పెన్షన్


Government of Telangana
Proceedings of the District Collector (PW), Sangareddy District

**కల్హేర్, జూలై 11 (ప్రజా జ్యోతి)** విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన ముగ్గురు మండల పంచాయతీ అధికారులను (ఎంపీఓలు) సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ హాజరుకాకపోవడం, అలాగే తన కార్యాలయంలో అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో కల్హేర్ మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) కృష్ణకుమార్‌పై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేసినట్లు అధికారులు తెలిపారు.

## బధిర ఉద్యోగుల సేవాభావం, ప్రతిభకు గుర్తింపు ఇవ్వాలి:

**కరీంనగర్ :** తెలంగాణ ఎన్జీవోల సంఘం అనుబంధ బధిర ఉద్యోగుల రాష్ట్ర సంఘం 10వ వార్షికోత్సవ వేడుకలు కరీంనగర్‌లోని టీఎన్జీవో కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి అధ్యక్షులు, కార్యదర్శులు, బధిర ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన బధిర ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథి దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, “బధిర ఉద్యోగులకు వినికిడిలో మాత్రమే లోపం ఉంటుంది గానీ, సేవాభావం, క్రమశిక్షణ, నిజాయితీ, ప్రతిభలో ఎలాంటి లోపం ఉండదు” అని పేర్కొన్నారు. బధిర ఉద్యోగుల సంక్షేమం, పదోన్నతులు, బదిలీలు తదితర సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు టీఎన్జీవోల సంఘం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు, బధిర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోటు ప్రమాదంలో తెలుగువారి మృతి సహాయ కార్యక్రమాలకు సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద:** వియత్నాం పర్యటనకు వెళ్లిన తెలుగు రాష్ట్రాలకు చెందిన కొందరు పర్యాటకులు అక్కడ బోటు ప్రమాదంలో మరణించారనే సమాచారంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వియత్నాంలోని ఫూ క్వాక్ ద్వీపంలో పర్యటనకు వెళ్లిన భారతీయులు బోటు ప్రమాదంలో మరణించారన్న సమాచారంపై ముఖ్యమంత్రి వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు.ప్రమాద వివరాలను తెలుసుకోవడంతో పాటు సహాయక చర్యలను ముమ్మరం చేయడంలో కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు వియత్నాంలోని భారతీయ ఎంబసీ కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని ఆదేశించారు.ఈ ప్రమాదంలో తెలుగువారు ఉన్నారని ప్రాథమిక సమాచారం అందిన నేపథ్యంలో పూర్తి సమాచారం తీసుకోవాలని, ఈ ఘటనలో క్షతగాత్రులకు అవసరమైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. బాధితులకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు.

పరిస్థితులు, మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువు, పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న పోషకాహారం, నమోదు వివరాలు, నిర్వహణను కూడా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తనిఖీలో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, “ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ బాధ్యత. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైన సౌకర్యాలన్నీ కల్పించేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తాం” అని తెలిపారు.

# అందోల్‌లో ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ ఫోకస్

**బూత్ స్థాయిలో సమన్వయమే విజయానికి కీలకం..**
**బీఎల్ఏలకు మంత్రి దామోదర్ రాజనర్సింహ దిశానిర్దేశం**



**అందోల్, (ప్రజాజ్యోతి) :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను విజయవంతం చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఆందోల్ నియోజకవర్గంలో ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా నియోజకవర్గంలోని చౌటకూరు, పుల్కల్, జోగిపేట మున్సిపాలిటీ, ఆందోల్, అల్లదుర్గ్, వట్పల్లి మండలాల్లో పర్యటించి బూత్ స్థాయి ఏజెంట్లు (బి ఎల్ ఎ లు), ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో వరుస సమావేశాలు నిర్వహించడం దీనికి నిదర్శనంగా నిలిచింది. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రతి అర్హ ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడడంతో పాటు, ఫారాల సేకరణ, పరిశీలన, డిజిటలైజేషన్‌ను గడువులోగా పూర్తి చేయడంపై మంత్రి ప్రత్యేకంగా దృష్టి పెట్టారు.

**బీఎల్ఏలదే కీలక బాధ్యత**

సమావేశాల్లో మంత్రి దామోదర్ రాజనర్సింహ బూత్ లెవెల్ ఏజెంట్లకు స్పష్టమైన కార్యాచరణను వివరించారు. ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు సక్రమంగా పూరించేలా సహాయం చేయాలని, ప్రతి బూత్‌కు రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలని సూచించారు. బీఎల్వోలు (బి ఎల్ ఓ లు)తో సమన్వయం చేసుకుంటూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవసరమైన సహకారం అందించాలని దిశానిర్దేశం చేశారు.

**జూలై 24 గడువే లక్ష్యం**

ఎస్ఐఆర్ ప్రక్రియలో జూలై 24లోపు అన్ని ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ పూర్తిచేసి డిజిటలైజేషన్ చేయాల్సి ఉన్నందున, సమయాన్ని వృథా చేయకుండా ప్రతి బూత్‌లో వేగంగా పని చేయాలని మంత్రి సూచించారు. బూత్ స్థాయి కార్యకర్తలు ఓటర్లతో నిరంతర సంబంధం కొనసాగించి ఎలాంటి లోపాలు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. ఆందోల్ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం విజయవంతం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో ప్రత్యేక యంత్రాంగాన్ని సిద్ధం చేసినట్లు సమావేశాల ద్వారా స్పష్టమైంది. బీఎల్ఏలు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్లు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తే లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యమని మంత్రి అభిప్రాయపడ్డారు.

**క్షేత్రస్థాయిలో సమన్వయానికి ప్రాధాన్యం**

బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఓటర్లకు ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే నివృత్తి చేసి, ప్రతి అర్హుడి వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశాల్లో పీసీసీ డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు డా. రాజీవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, సురేందర్ గౌడ్, జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, నియోజకవర్గంలోని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వట్పల్లిని పరిపాలన--వైద్య సేవల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు

**30 పడకల ఆధునిక ఆస్పత్రి పనుల పరిశీలన..**
**పోలీస్ స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు ప్రతిపాదిత స్థలాల తనిఖీ**

**అందోల్, (ప్రజాజ్యోతి):** ఆందోల్ నియోజకవర్గంలోని వట్పల్లి మండలాన్ని మెరుగైన వైద్య, పరిపాలనా సేవల కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలను వేగవంతం చేస్తోంది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం వట్పల్లిలో పర్యటించి నిర్మాణంలో ఉన్న 30 పడకల అత్యాధునిక ప్రభుత్వ ఆస్పత్రి పనులను పరిశీలించడంతో పాటు, కొత్త పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయాల కోసం ప్రతిపాదించిన స్థలాలను పరిశీలించారు.

**ప్రజలకు చేరువలో ఆధునిక వైద్యం**

వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 30 పడకల ఆస్పత్రి పూర్తయితే వట్పల్లి మండల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం చిన్నచిన్న చికిత్సల కోసం కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తున్న పరిస్థితి గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్వరగా వైద్య సేవలు అందేలా ఆస్పత్రిని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.



**ఒకే ప్రాంగణంలో కీలక ప్రభుత్వ కార్యాలయాలు**

పర్యటనలో భాగంగా వట్పల్లి వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ప్రతిపాదిత పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల స్థలాలను మంత్రి పరిశీలించారు. ఈ కార్యాలయాలు ఒకే ప్రాంతంలో ఏర్పాటైతే ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని అధికారులు భావిస్తున్నారు.

పోలీస్ స్టేషన్, రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయాలు ఆధునిక భవనాల్లో పనిచేయడం వల్ల ప్రభుత్వ సేవల సామర్థ్యం పెరగడంతో పాటు ప్రజల సమయపాలన, సేవల వేగం కూడా మెరుగుపడే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ మౌలిక వసతులను బలోపేతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగానే ఈ ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్నాయి. ఇటీవల ఆందోల్ నియోజకవర్గంలో విద్య, వైద్యం, రహదారులు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. వట్పల్లి పర్యటన కూడా అదే అభివృద్ధి ప్రణాళికలో భాగంగా నిలిచింది. నిర్మాణ పనుల పురోగతిని మంత్రి స్వయంగా పరిశీలించడం వల్ల పనులు మరింత వేగం పుంజుకునే అవకాశముందని స్థానికులు భావిస్తున్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవంపై అవగాహన సదస్సు

**జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించినారుఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జూలై 11 నుంచి 18 వరకు జిల్లా వ్యాప్తంగా జనాభా నియంత్రణ ,మాత శిశు సంరక్షణ ,అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు . బిడ్డకు బిడ్డకు మధ్య కనీసం మూడు సంవత్సరములు ఎడం ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించాలని దీనివలన తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు బాల్య వివాహాలు ప్రోత్సహించరాదని ఆర్థిక అభివృద్ధి ,ఆరోగ్యం, విద్య సమానత్వం బాధ్యతయుతమైన జీవన విధానం చిన్న కుటుంబంతోనే సాధ్యమని తెలిపారు,ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం ఘనంగా నిర్వహిస్తారు, 2026 సంవత్సరానికి గాను దీని ప్రధాన థీమ్ యువత ఆశలు ఆకాంక్షలు నెరవేర్చడం నేడు మరియు భవిష్యత్తు కోసం-- తెలంగాణలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా కుటుంబ నియంత్రణ ఆరోగ్య సంరక్షణ మరియు సుస్థిర అభివృద్ధిపై అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి విద్యాసంస్థలు, మరియు స్వచ్ఛంద సంస్థలు, జనాభా నియంత్రణ మరియు వనరుల సద్వినియోగం పై ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నాయి .అదేవిధంగా డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ13-07-2026 నాడు నిర్వహించబోయే జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమమును విజయవంతముగా నిర్వహించాలని సూచించారుకుటుంబ నియంత్రణ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన వారికి శాలువా మెమొంటోళ్ళతో సన్మానించారు బెస్ట్ ఫ్యామిలీ ప్లానింగ్ సర్జన్ డాక్టర్ దివ్య జి జి హెచ్, డాక్టర్ కేజీయ గైనకాలజిస్ట్, డాక్టర్ రోహిణి భూపాల్ పల్లి, శ్రీలత ఏఎన్ఎం మొగుళ్లపల్లి, రాజశ్రీ ఆశ పొట్లపల్లి విలేజ్ ,మధుమిత వైఫ్ ఆఫ్ సంతోష్ రాజీవ్ కాలనీ భూపాల్ పల్లి ఒక బిడ్డ కలిగి ట్యూబెక్టమీ ఆపరేషన్ చేయించు కున్నారు , ఈ కార్యక్రమంలో పి ఓ లు డాక్టర్ శ్రీదేవి సందీప్ డెమో కె శ్రీదేవి ఏ ఎం ఓ సుధాకర్, సూపర్వైజర్ లు ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్లు ,ఆశాలు మొదలగు వారు పాల్గొన్నారు.

## భూ రీ-సర్వేకు అత్యంత ప్రాధాన్యత..

**మార్చి-2027 నాటికి పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి ఆదేశం**

**కరీంనగర్ :** భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలుకావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, మార్చి -2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయాలని సూచించారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.60 చెల్లిస్తామని తెలిపారు. సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, పెండింగ్ 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఆగస్టు 15 నాటికి ప్రతి ప్రభుత్వ, గురుకుల విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులతో సమీక్ష నిర్వహించి, జిల్లాలో ఎంపికైన 70 గ్రామాల్లో రీ-సర్వే పనులను వేగవంతం చేయాలని, సాదాబైనామా పెండింగ్‌లో ఉన్న 26 వేల దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## 83విద్యార్థుల భవిష్యత్తే ప్రభుత్వ బాధ్యత?

**చల్లూర్ ఉర్దూ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**హుజురాబాద్ :** వీణవంక మండలం చల్లూర్ గ్రామంలోని ఉర్దూ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు, బోధన విధానం, తరగతి గదుల నిర్వహణ, మధ్యాహ్న భోజనం నాణ్యత, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య